# A పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

## ఆకెళ్ల రామచంద్రరావు

# మౌనమే నీ భాష...

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

బి.ఎడ్ విద్యార్థులకు ఆరోజు వెలిడిక్టరీ ఫంక్షన్. ఆ రోజుతో క్లాసులు పూర్తయిపోయాయి. కాలేజీకి పోనవసరం లేదు, ఎస్సయిన్‌మెంట్లు పూర్తి కావలసినవాళ్లు తప్ప.

ఆరోజు ఫేర్‌వెల్ పార్టీ హోటల్ వసుదనా రూఫ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసుకున్నారు.

విష్ణువర్ధన్ పదినిమిషాలు ఆలస్యమైనా అసలు కార్యక్రమానికి అందుకున్నాడు.

'మోటర్‌బైక్ మీద కూడా లేటు రావడమేనా?' అంది సౌందర్య ఎదురొచ్చి.

"అదే ట్రబులిచ్చింది. ఏం చెయ్యను?" చిరునవ్వుతో చెప్పాడు విష్ణువర్ధన్.

"విష్ణూ! జస్టే మినిట్..." అంటూ ప్రక్కకి తీసికెళ్లింది సౌందర్య.

ఆమె ప్రవర్తనకి కొంచెం ఆశ్చర్యం కలిగినా ఆమెతోపాటు ప్రక్కకి వెళ్లాడు.

"నాకిప్పుడే సమాధానం కావాలి" అంది మడిచిన కాగితం అతని చేతిలో పెడ్తూ

సౌందర్య వంక తేరిపారి చూశాడు.

ఒకసారి తను అన్నమాటలు గుర్తొచ్చాయ్.

"రోజ్ కలర్ శారీ కట్టుకుని రాకండి. నా దిష్టే తగులుతుంది"

అపుడు ఆమె దాన్ని అభినందనగా స్వీకరించి చిన్నగా నవ్వుకొంది. ఇవాళ అదే శారీలో తన కెదురొచ్చి ఈ లెటర్ చేతిలో పెట్టడం అంతరార్థం?!

'ఏమో క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అన్నాడు మహాకవి.

ఆమె కళ్లలోకి ఒక్కసారి సూటిగా చూశాడు.

ఎవరూ గమనించడంలేదని రూఢి చేసుకున్నాక ఆ ఉత్తరం ఓపెన్ చేశాడు.

డియర్,

మీరు నాకు చేసిన సహాయానికి కృతజ్ఞతలు. అయితే మీకివ్వాల్సిన డబ్బు ఇప్పట్లో ఇవ్వలేను. ఎప్పుడివ్వగలనో తెలీదు. అసలివ్వగలనో లేదో కూడా చెప్పలేను. ఇలా రాస్తున్నందుకు ఏమీ అనుకోకండి. అంచేత మీరు దాన్ని నానుంచి ఏ రకంగా తీసుకున్నా లేదా తీసుకుందామన్నా నాకు అభ్యంతరం లేదు. సంతోషం కూడాను. జవాబిస్తారు కదూ!

మీ
ఎస్.

మళ్లీ చదివాడు నమ్మలేనట్లు.
అక్షరాలా అవే అక్షరాలు!
మైగాడ్! ఏమిటీ పిల్ల!

సౌందర్య పేరుకు తగ్గట్టుగా ఉంటుంది.

హాయైన పాటకు పల్లవిలా, వయ్యారి పారాణి పాదాల అందెల మోతగా, రెండు పదుల గుండెలో పలికే ఊహాగీతంలా వుంటుంది.

అలాంటి సౌందర్యని విష్ణువర్ధన్ ఎప్పుడూ మరోలా అర్థం చేసుకోలేదు.

ఇపుడు ఆమె రాసిన ఉత్తరానికి ఆమెని ఎలా అర్థం చేసుకోవాలో తెలీడంలేదు.

సమయం రాత్రి తొమ్మిది గంటలు దాటింది. ఫంక్షన్ హడావుడి తగ్గి జనం పల్చబడ్డారు. టాటాలు చెప్పుకుని ఎక్కడి వాళ్లక్కడ జారుకుంటున్నారు నెమ్మదిగా.

సౌందర్య దృష్టి ఇటే.

తప్పించుకోవడం అసాధ్యమై పోతోంది విష్ణువర్ధన్‌కి.

"కిళ్లీ తీసుకున్నారా?" అంటూ వచ్చి విష్ణువర్ధన్ ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

వెతకబోయ్యేదని తీగె చేతికి తగిలినట్లయింది అతనికి.

"ఆహా... 'ఇదుగో'" తాంబూలంతో ఎర్రబడిన నోరు చూపించాడు.

ఏమీ తోచనట్టు సిగరెట్ వెలిగించాడు. రెండు రింగుల్లా పొగను వదిలి పొగకేసే చూస్తూ అన్నాడు.

"ఎందుకలా రాశారు?"

"... ... ..."

"నన్ను అలా ఎందుకు ఊహించారు? నేనెప్పుడైనా మీ దగ్గర ఏరకంగానైనా అలా బయటపడ్డానా? లేదా నేనేదైనా వడ్డీ వ్యాపారస్తుడి ననుకున్నారా? ప్రతిఫలాన్ని ఆపేక్షించి

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

పెట్టుబడి పెట్టడానికి?''

సౌందర్య ఏమీ మాట్లాడలేదు. ఏమీ తెలీని హైస్కూలు పిల్లలా నెయిల్ పాలిష్ వంక చూసుకుంటోంది.

''మిమ్మల్నే... ఎందుకలా సిల్లీగ ఆలోచిస్తుంటారు?''

''మీకు సిల్లీగా వుందేమోగానీ ఆలోచించక పోడం, వాస్తవాల్ని మరిచిపోయినట్టు నటించడం నావల్ల కాదు. చాలామంది అవే తెలివితేటలనుకుంటారు. అవి నాకక్కర్లేదు. మీరు చేసిన సాయానికి ప్రతిఫలాన్ని ఏ రకంగానైనా నానుంచి తీసుకోవచ్చు!''

''అంటే?''

''ఇంకా వాచేత వాగించాలనా? ఏమిటలా బరితెగించి మాట్లాడుతోందని అనుకోకండి. జీవితంలో చేదు వాస్తవాల్ని ఎదుర్కొంటున్న నేను ఇలా వాస్తవికంగా మాట్లాడ్డంలో తప్పు లేదనుకుంటు న్నాను''

''నేనసలు ఎప్పుడైనా మిమ్మల్ని ఏమైనా అడిగానా?''

''లేదనుకోండి. అడిగినా ఇదే సమాధానం చెప్పి ఉండేదాన్ని''

''సౌందర్యా! మీ కేమైందసలు? పిచ్చిగానీ పట్టిందా?''

''ఇంకా లేదులెండి!'' అంది నిర్లిప్తంగా.

''చూడండి! నేనేదో ఉద్దేశంతో మీకు డబ్బు సాయం చేశానని, దానికి తప్పకుండా బదులు తీర్చుకోవాలని... అంత సిల్లీగా ఎలిమెంటరీ స్కూలుపిల్లలా ఎందుకాలోచించారు? చాలా పొరపాటు పడ్డారు. యూ సిల్లీగర్ల్... నెవర్ థింక్ ఇన్ దోజ్ లైన్స్. అయ్ రిగార్డ్ యూ యాజ్ మై గుడ్ ఫ్రెండ్ అండ్ క్లాస్‌మేట్ అండర్‌స్టాండ్? మీ చదువు చరమాంకంలో డిస్టర్బ్ కాకూడదని సాయపడ్డానంతే. ఓసారి ఏదో మాటల సందర్భంలో మీరే అన్నారు... రేపు బయటికి వెళ్లాక ఇంటికి పెద్దమ్మాయిగా నా బాధ్యత ఎంతో ఉందని. మీ బాధ్యతని చేపట్టేందుకు వచ్చే చివరి అవకాశాన్ని మీ చేయి జారనివ్వ దలుచుకోలేదు. మీకు సాయపడ్డంలో ఎంతో ఆనందం, దాంట్లోనే ఎంతో తృప్తి ఉన్నాయ్... దయచేసి దాన్ని రూపాయల్తో కొలవకండి... ప్లీజ్... ఇప్పటికే చాలా లేటయింది. బయలుదేరదామా?'' అన్నాడు విష్ణువర్ధన్.

''అలాగే...'' అంటూ తను కూడా లేచింది సౌందర్య.

ఒకరిద్దరు ఫ్రెండ్స్ దగ్గర వీడ్కోలు చెప్పి నెమ్మదిగా కిందికి వచ్చారు.

నిశాదేవి ఒడిలో చేరడానికి అప్పటికే నగరం సమాయత్తమై పోయింది.

పార్కింగ్ ప్లేస్‌లో వుంచిన మోబైక్ తీసి స్టార్ట్ చేశాడు విష్ణువర్ధన్.

పువ్వులా వెళ్లి వెనక కూర్చుంది సౌందర్య. మోటార్‌సైకిల్ శబ్దం చేసుకుంటూ దూసుకుపోయింది.

* * *

విష్ణువర్ధన్ జీవితంలోకి ప్రవేశించ కుండానే తొంగిచూసి నిష్క్రమించింది సౌందర్య.

61 వ పేజీ చూడండి



56 వ పేజీ తరువాయి

అయితే ఆమె ప్రవేశ నిష్క్రమణలు అతనిలో ఓ మధురిమను మాత్రం మిగిల్చిపోయాయి.

ఆమె నిజాయితీ, నిష్కపటత, స్నేహశీలత అతని మనస్సులో చెరగని ముద్రవేసి ఆమెను ఉన్నత స్థానంలోనే ఉట్టే పెట్టాయి.

* * *

ఫ్లాష్... ఫ్లాష్... ఫ్లాష్...

ఇపుడు విష్ణువర్ధన్ కాలేజీలో బాధ్యతాయుతుడైన లెక్చరర్. ఎమ్.ఏ అయ్యాక సర్దాగా బిఎడ్ చేసిన అతనికి గమ్మత్తుగా లెక్చరర్ జాబ్ వచ్చింది.

కాలేజీలో విష్ణువర్ధన్ కొలీగ్ అమృత.

రేఖ అతనికి అమృతద్వారానే పరిచయమైంది.

సాయంత్రం వేళల్లో అమృతా వాళ్లింటికి వెళ్తూండేవాడు విష్ణువర్ధన్. రేఖ అమృతకోసం వస్తూండేది.

అక్కడ రేఖ, విష్ణుల పరిచయం — స్నేహంగా, స్నేహం అభిమానంగా, అతి చనువుగా రూపు దాల్చడానికి ఎక్కువ కాలం పట్టలేదు.

ఇపుడు వాళ్లిద్దరూ అమృత ఇంటికి ఆమె కోసం కాక వాళ్లకోసమే వస్తున్నారు.

అమాటే ఓరోజు అమృత సరదాగా నవ్వుతూ అంటించే సరికి ఇద్దరూ ఉడుక్కున్నంత పన్జేశారు.

అయినా వాళ్లు అక్కడికి రావడం మానలేదు. వాళ్లను ఆహ్వానించడం, ఆదరించడం అమృతా మానలేదు.

ఆరోజు

అమృత భర్తతో అర్జెంటుగా తిరుపతి ట్రిప్ వెళ్తూ ఇంటి తాళం విష్ణువర్ధన్‌కి ఇచ్చింది.

మహద్భాగ్యంగా అందుకున్నాడు విష్ణు.

కాబోయే భార్యతో కాస్తంత ఏకాంతం! ఎవరికి మాత్రం ఇష్టముండదు. ఎగిరి గంతేసినంత పన్జేశాడు.

'ఆఫ్టరాల్ సుభాష్‌గాడు మందు కొట్టి సాయంత్రాలు తనకు ప్రిమారిటల్ సెక్స్‌మీద ఉపన్యాసాలిస్తాడా! రేపు నైంటీ మినిట్స్ టేప్ పెట్టాలి వెధవకి...'' కసిగా అనుకున్నాడు


అసలు వీళ్లిద్దరి ధోరణే అంతుపట్టక ఎప్పటికీ ఏమీ తేల్చుకోలేక పోతున్నారేమో ననుకుని అమృతే కావాలని తిరుపతి ట్రిప్ వేసిందేమో అనుమానమే!

* * *

''నీకూ నాకూ మధ్య అసలు దూరం అనేదే వుండకూడదు'' ప్రక్కన ఒదిగి కూర్చున్న రేఖకీ తనకీ మధ్యదూరం అరిచేతులతో కొలుస్తూ అన్నాడు విష్ణువర్ధన్.

రేఖ పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయ్. బుగ్గలు అర్జెంటుగా ఎరుపెక్కాయ్. అయినా కూర్చున్న చోటునుంచి అంగుళం కదల్లేదు.

''సరే నేనే జరుగుతాను. నువ్వెలాగూ నా దగ్గరకు రావుగా'' సోఫా కమ్ బెడ్‌మీద ఆమెకు తగుల్తూ జరిగాడు.



# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు

రేఖను తగుల్తున్నా ఆమె ఏం మాట్లాడలేదు. కించిత్తు కూడా కలవరపడ్డట్టు లేదు. మౌనంగా నేలచూపు లు చూస్తుండి పోయింది.

''మాటలే కరువయ్యాయి. ఏమైనా మూగనోము పట్టావా?'' మెడమీదుగా ఆమె భుజంమీద చేయి వేసి చెవుల్లో గుసగుసలాడాడు.

అలా గుసగుస లాడుతున్నపుడు కావాలనే ఆమె బుగ్గలని కూడా పెదవుల్తో ఓమారు పలకరించాడు.

ఈమారు కూడా రేఖ ఏం మాట్లాడలేదు.

ఓసారి కళ్లెత్తి విష్ణువర్ధన్ మొహంలోకి చూసి తల దించేసుకుంది.

రేఖనలాగే చూస్తున్నాడతను. తన్మయంగా, విస్మయంగా చూస్తున్నాడు. ఆమె స్పర్శను అనుభవిస్తున్నాడు. ఆమె భుజంపై అతని చేయి పారాడుతోంది. జాకెట్‌కీ ఆమె శరీరానికీ వున్న బంధాన్ని పరిశీలిస్తున్నాయతని చేతులు.

ఆ స్పర్శ మనోహరంగా ఉంది.

అతనిలో గిలిగింతలు రేపుతోంది.

కోరికలు సీతాకోకచిలుకలై ఎగుర్తున్నాయ్.

ఆ స్పర్శ ఆమె సాన్నిధ్యం, ఏకాంతం, నిశ్శబ్ద వాతావరణం తాండవిస్తున్న ఆ గదిలో, జడలో మల్లెల సువాసనలతో కలబోసిన ఇంటిమేట్ పరిమళం అతనికి వింత అనుభూతిని కలించి మరో లోకంలో విహరింప చేస్తోంది.

నెమ్మదిగా అతని తల ఆమె భుజంపై వాలిపోయింది.

కొన్ని క్షణాలు నిశ్శబ్దం రాజ్యం

చేసింది.

ఆమె రెండు భుజాలు పట్టుకుని తన వేపుకి తిప్పుకున్నాడు.

"నువ్వసలు రావనుకున్నాను తెల్సా?"

ఓసారి అతని కళ్లలోకి చూసి చిలిపిగా నవ్వింది!

ఆ నవ్వులో కాస్త గర్వం అతనిలో రోషం పుట్టించింది. వెంటనే అతని కుడిచెయ్యి ఆమె నడుం దగ్గర వడిసి పట్టింది. ఆమెను తనవేపుకి తిప్పుకుని గులాబీరేకుల్లాంటి పెదాల్ని ఆత్రంగా అందుకున్నాడు.

కాస్సేపు అసౌకర్యంగా గిలగిల లాడినా ఆనక సహకరించింది.

నిండా మధుపాత్ర, తనివితీరని ఆర్తి పోటీ పడుతున్నట్టుగా వుంది. మండు టెండలో తాటిముంజెలు తింటున్న అనుభూతి!

అలా ఎంతసేపున్నారో వారికే తెలీదు.

గుండె గొంతుతో ఆలపిస్తేనే అనుబంధానికో నిర్వచనం.

రెండు మనసులు నినదిస్తేనే వ్యా నగీతానికో అర్థం.

రేఖనలాగే పొదివి పట్టుకుని లేచాడతను.

ఆమె కూడా మాధవీలతలా అతన్ని అల్లుకుపోతోంది.

మెల్లిగా డబుల్‌కాట్ దగ్గరకు నడిపించుకెళ్లాడు.

ఆమె పూలచెండులా మంచం మీద వాలిపోయింది.

కనీకానని ఆ చీకట్లో గుండె పారేసుకుని ఆమె జాకెట్ గుండీలు వెతుకుతున్నాడు.

శిశువుగా ఉన్నప్పటి నుంచే ప్రారంభమయే వెతుకులాటే ఇది. అయినా పరమార్థంలో ఎంత తేడా?! అపుడు బతుకు లాటకోసం అయితే ఇపుడు వలపులాటకోసం. అదే విచిత్రం!

ఒకటి ప్రాథమిక అవసరమైతే మరోటి మదనావస్థకు ప్రేరణ!

అతని చేయి ఆమె ఎదలోయలలో విహరిస్తోంది. ఆమె అతన్ని గమనించడంలేదసలు. అదో లోకంలో వుంది.

ఆ క్షణంలో వాళ్లిద్దరూ మిగతా ప్రపంచం నుండి తాత్కాలికంగా నిష్క్రమించినట్టే లెక్క.

ఇపుడు వారిద్దరూ కేవలం స్త్రీపురుషులు.

ఆమె అర్పించుకుంటోంది. అతను స్వీకరిస్తున్నాడు.

అతనిది దుమికే ఆవేశం.

ఆమెది దుమికించే ఆరాటం.

వాళ్లిద్దరి మధ్యా సిగ్గుపొరలు ఒకోటే సిగ్గుపడి తొలిగిపోతున్నాయి.

ఆమె ఉడుపులు పక్షులే అయ్యాయి.

అతని వేళ్లు ఆమె అంగాంగాలతో ఆడుకుంటున్నాయ్.

ఎదల్లో కోయిలనాదం.

గాలికే తెలీని నిశ్శబ్దం.

అలా కొన్ని మధురక్షణాలు గతంలోకి పారిపోయాయ్.

హాయిగా సాగే పాటలో ఎక్కడో ఓ అపశృతి!

అమృతభాండంలో విషబిందువులా మధురసంలో దర్భపుల్లలా పుల్ల విరిచినట్లు —

నిశ్శబ్దాన్ని బద్దలు చేస్తూ

ఆమె తీవ్ర స్వరం...

"నో... నో... నో... ప్లీజ్ లీవ్ మీ..."

అతన్ని బలంగా తోసేస్తోంది.

అదిరిపోయాడు.

ఆశ్చర్యంతో అప్రతిభుడై పోయాడు.

ఈ శార్తీకేమైంది?

పున్నమి సముద్రానికి అడ్డుకట్ట వేయడమా?

నో... నాకెటాలా...

ఆమెని ఆక్రమించుకునే ప్రయత్నంలోనే ఉన్నాడు.

"విష్ణూ! ప్లీజ్... లీవ్ మీ... వదిలెయ్..."

అతను వదల్లేదు.

"నాకిష్టం లేదు..." కర్కశంగా చెప్పింది.

ఆమె ఒకోమాట ఈటెలా అతన్ని ఈ లోకంలోకి తెచ్చి పడేస్తోంది. అయినా ఆమెపై గ్రిప్ మాత్రం అలాగే ఉంది.

"వదలవా! కేకలేస్తాను... అరిచి గొడవ చేస్తాను" ఆడదాని ఆఖరు అస్త్రం వేసేసింది.

ఆమె అది అస్త్రమనే అనుకుంది కానీ తర్వాత తనకు శస్త్రమై తగుల్తుందని ఆ క్షణంలో ఆమెకు తెలీదు.

అతనింక జీవితంలో ఆమె ముఖం చూడకూడదని నిశ్చయించుకున్నాడు కాదు ఆమె ప్రవర్తన అలా చేసింది.

ఆమెతో అనుబంధం అంటేనే జుగుప్స పుట్టించింది!

ఆమె ముఖంలోకి చూశాడు. ఏదో

సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ నాల్గవ పేజీ చదువుతున్నారు ఈ పేజీ అయిపోగానే మాగ్‌జైన్ నుంచి పేజీలు తొలగించి మీ సెంటర్ సెన్సేషన్ కలెక్షన్ ఫైలులో వేసుకోండి.

తెలీని పట్టుదల కన్పించింది. మరుక్షణం ఆమెను ఒక్క తోపు తోశాడు విసురుగా.

ఆ విసురుకి గదిలో మరోమూలకెళ్లి పడింది.

విష్ణు మెదడు శూన్యమై పోయింది. మొద్దు బారిపోయింది.

అచేతనుడై పోయాడు. జడుడైపోయాడు.

ఏం చెయ్యాలో ఏం చేయకూడదో ఏం మాట్లాడాలో ఏం మాట్లాడకూడదో... ఏమీ అర్థం కావడంలేదు...

గబగబా ఓ సిగరెట్ ముట్టించాడు.

రేఖ అటుతిరిగి మౌనంగా బట్టలు వేసుకుంటోంది.

ఇపుడు నగ్నంగానూ, అర్ధనగ్నంగానూ ఆమెనే చూస్తున్నా అతనికేమీ అనిపించడంలేదు. చేష్టలుడిగిన వాడిలా వున్నాడతను.

చాతలేక కాదు చాతకాక కాదు అదోవిధమైన మానసిక అయిష్టత! అంతే!

రేఖ బట్టలు వేసుకుంది. కానీ జాకెట్ బాక్ హుక్స్ పట్టడంలేదు. రెండు మూడు సార్లు ప్రయత్నం చేసింది.

విష్ణువర్ధన్ దగ్గరికొచ్చి ఓ నవ్వునవ్వింది.

"చూస్తారేం?... హుక్స్ పట్టడంలేదు"

ఒకప్పుడైతే ఆ నవ్వుకి అమాంతం పడిపోయేవాడే. కానీ ఇపుడేమీ అవలేదు.

మాట్లాడకుండా హుక్స్ పెట్టేశాడు.

కానీ ఒక మాట మాత్రం అడగకుండా వుండలేక పోయాడు.

"తెలిసీ ఎందుకొచ్చావ్?"

"కాదు. వచ్చాక తెలిసింది"

"తప్పు... అబద్ధం.." అరిచాడతను.

అది అబద్ధమని ఆమెకీ తెలుసు.

కానీ ఆమె సగటు ఆడది.

అతను మాత్రం సగటుమగాడు కాలేకపోయాడు. ఎప్పుడో... ఎక్కడో... ఏదో... ఒక పొరపాటు.... అంతర్లీనంగా అతని మనసు ఘోష పెడుతోంది.

వచ్చేవారం

మరో సెంటర్ సెన్సేషన్*